# నైతికత యొక్క నిబద్ధతపై



యువరాజు, జె. సి.ఐ

Telugu Version

JCI

**www.littlekingjci.com**

Telugu Erstausgabe
Titel: నైతికత యొక్క సిద్ధాంతాలపై
© 2018 Friedhelm Wachs

Umschlag/Illustration: strichfiguren.de (Adobe Stock)
Autor: Friedhelm Wachs
Übersetzung: Sindhura Thadi
Lektorat, Korrektorat: Sabine Schierwagen

Die deutsche Originalausgabe erschien 2018 im
Verlag: Metropolis Medien Verlags GmbH, Leipzig
ISBN: 978-3-7479-0105-2

Das Werk, einschließlich seiner Teile, ist urheberrechtlich geschützt. Jede Verwertung ist ohne Zustimmung des Verlages und des Autors unzulässig. Dies gilt insbesondere für die elektronische oder sonstige Vervielfältigung, Übersetzung, Verbreitung und öffentliche Zugänglichmachung.

Bibliografische Information der Deutschen Nationalbibliothek:
Die Deutsche Nationalbibliothek verzeichnet diese Publikation in der Deutschen Nationalbibliografie; detaillierte bibliografische Daten sind im Internet über http://dnb.d-nb.de abrufbar.

by Friedhelm Wachs || Senator #62758
European Senate President 2018/2019

Translation: Sindhura Thadi
Language: Telugu

ఒకానొక్కప్పుడు, ఒక
యువరాజు ఉండేవాడు.
అతని పేరు జె సిటిజెన్ ఫస్ట్.
జె సి. ఎ. రోజంతా విచారంగా
ఉన్నాడు.





అతను చుట్టూ చూస్తే, అంతా అహంకారంతో నిండిపోయి వుంది. ఎవ్వరు పక్కన వున్న వాళ్ళని పట్టించుకోవటం లేదు. యువరాజులు వారి గురించి మాత్రమే ఆలోచించుకుంటున్నారు. బూడిద రంగు మహారాజులు ఇంకా దారుణం. అయినా ఏ ఒక్క రాజు ఆనందంగా లేరు.

ఎంత భయంకరమయిన పరిస్థితి!

యువరాజు జి. సి.ఐ. ఈ పరిస్థితిని మార్చాలనుకున్నాడు. తన తోటి ప్రజలకు, పిల్లలకి, వ్యాపారులకి, చదువు కోసం, పేదవారికి, స్థానికంగా నివసిస్తున్నవారికి ఏదో చేయాలనుకున్నాడు.

యువరాజు నవ్వుతూ సంతోషంగా వుండాలనుకుంటున్నాడు. జీవితాన్ని సరదాగా గడపాలనుకుంటున్నాడు. ఈ అద్భుతమయిన ప్రపంచాన్ని అన్వేషించి ఏదయినా కొత్తగా నేర్చుకోవాలని అనుకుంటున్నాడు.

యువరాజు ఇవన్నీ సొంతంగా చేయగలడా, మరి ఎలా?

అతను తీవ్రంగా ఆలోచించగా అద్భుతమయిన ఆలోచన వచ్చింది.





"మిగతా రాజులు ఎవరయితే జీవితంలో మార్పు కోరుకుంటున్నారో వారితో నేను ఎందుకు మాట్లాడకూడదు?" అని ఆలోచించాడు యువరాజు.

"ప్రక్కవారి నుండి నేర్చుకోవటం విజయానికి సోపానం" అని నిశ్చయంగా జి.సి.ఐ. ముందుకు కొనసాగాడు.

అతను మిగతా రాజులందరిని కలవటానికి తన రాజ్యాన్ని వదిలేసి సుదీర్ఘ ప్రయాణం మొదలుపెట్టాడు.

ముదురు నీలం రంగు రాణి చెప్పింది:








అది గొప్ప సలహా అని యువరాజు జె.సి.ఐ. ఆనందంతో

గెంతుకుంటూ నడుస్తూ, తన ప్రయాణాన్ని కొనసాగించాడు...



ఆకుపచ్చ రాజుకి తెలుసు:





“ఎంత అద్భుతం!” యువరాజు జె.సి.ఐ. అనుకున్నాడు.

“కేవలం ప్రారంభిస్తే చాలు, అది  అనుకూలమయిన మార్పుకు దారితీస్తుంది.”

మళ్ళీ తన ప్రయాణాన్ని కొనసాగించాడు...






ఎరుపు రాజు అతనికి సలహా ఇచ్చాడు:



అంగడిలో చేపలు కాదు, చేప వలను అమ్ము. ప్రజలు చేపలు పట్టడం నేర్చుకుంటే, వారికి వారు ఎలా సాయపడాలో నేర్చుకుంటారు. స్వీయ సహాయం మన బాధ్యత. అదే స్వేచ్ఛ. ఎవరయితే స్వేచ్ఛగా జీవిస్తారో .వారు న్యాయాన్ని పరిరక్షిస్తారు."





"గొప్ప విషయం తెలిసింది"  అని జి.సి.బి. అనుకున్నాడు. " అది చాలా ఉపయోగపడుతుంది!"

ముఖం మీద చిరునవ్వుతో యువరాజు ముందుకు సాగాడు.









ఊదా రంగు రాణి చెప్పింది అతనికి:


"ఒక మనిషి యొక్క ఐశ్వర్యం, అతని ప్రాపంచిక వస్తువులు కాదు. వారి గొప్ప ఐశ్వర్యం, వారి గుణం మరియు వ్యక్తిత్వం. ఎంత ఎక్కువ వ్యక్తిత్వానికి శిక్షణనిస్తే, అంత బాగా సమాజానికి సేవ చేయగలవు.."

నా జీవితమంతా నా వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుకోవటానికి శిక్షణనివ్వాలి. వినటానికి చాలా బాగుంది. ఇది మన తోటివారు కష్టాలలో వున్నపుడు హెచ్చరించి సాయం చేయటానికి ఉపయోగపడుతుంది." అని తనలో రాసి జి.సి.ఐ. అనుకున్నాడు. యువరాజు తన ప్రయాణాన్ని ముందుకు కొనసాగించాడు.



నీలం రంగు రాజుకి తెలుసు:


ఏ వ్యక్తి పక్షపాతం మరియు తన పర బేధం లేకుండా ఒంటి చేత్తో నడిపిస్తాడో అతను గొప్ప వ్యక్తి. ఎప్పుడయితే ఒకే నియమాలు అందరికీ వర్తించబడతాయో, అప్పుడు మాత్రమే నాయకత్వం విశ్వసనీయమవుతుంది. చట్టం మాత్రం చేస్తుంది. ఏ బంధాలు, స్నేహాలు దీన్ని నిర్దేశించవు.



స్నేహితులకే కాకుండా అందరికీ ప్రాధాన్యం ఇచ్చినపుడు, అందరూ కలిసి ఆనందంగా బ్రతకటానికి ఉపయోగపడుతుంది. అదే నియమాలు అందరికీ వర్తిస్తాయి. అది చాలా మంచి ఆలోచన. ఈ ఆలోచనలతో మనసులో బద్రపరచుకుని, జె.సి.బి. తన ప్రయాణాన్ని కొనసాగించాడు.





నారింజ రాజు చెప్పాడు:

నువ్వు ఎక్కడికి వెళితే, అక్కడికి
మనస్ఫూర్తిగా వెళ్ళు. ఒక విషయం
గుర్తుపెట్టుకో, ఏదీ మనకి ఊరికే రాదు,
ఏదయినా చర్యకి విలువ
ఎప్పుడొస్తుందంటే, నువ్వు స్వచ్ఛందంగా
మనస్ఫూర్తిగా చేసినప్పుడు మాత్రమే.





యువరాజు జె.సి.ఐ. అకస్మాత్తుగా తలెత్తి చూశాడు. తన కళ్ళని తానే నమ్మలేకపోయాడు. చాలా దగ్గరలో ఒక కోటను చూశాడు. తను అప్పటికే తన రాజ్యాన్ని చేరుకున్నాడా?

అతడు చాలా ఆనందంగా మరియు సరదాగా  ప్రపంచాన్ని మొత్తం ప్రయాణించి గొప్ప గొప్ప సలహాలు తీసుకున్నాడు.

జి.సి.ఐ. తను ఏ సలహాలయితే రాజులు, రాణులు దగ్గర నుండి నేర్చుకున్నాడో, వాటిని వెంటనే ఆచరణలో పెట్టడం మొదలుపెట్టాడు.

తన ప్రజలు కూడా  ప్రయాణం చేస్తే, వారు ఇదే అనుభవాన్ని పొందుతారు. ప్రపంచానికి మంచి చేసి, అదే సమయంలో వారు సరదాగా గడుపుతారు..


వారు ఇతరులు ఇంటికి విచ్చేసేలా, వారి ఇంటి ద్వారాలు తెరచి వుంచారు. వారు కొన్ని నియమాలు రూపొందించుకున్నారు, అవే నియమాలు సందర్శకులు కూడా పర్తించేలా. అది భలే సరదాగా వుంది.





మిగతా రాజులు, వారు జె.సి.ఐ. నుండి చాలా నేర్చుకున్నట్లు గ్రహించారు. వారు చాలా ఆనందంగా వున్నారు, ఎందుకంటే... జె.సి.ఐ. అతని కోసం అతను ఏమి ఉంచుకోలేదు. అతను అన్ని గొప్ప చిట్కాలు, సలహాలు ఇతర రాజులతో పంచుకున్నాడు. వారు ప్రపంచాన్ని ప్రతి రోజు కొంచెం కొంచెం మెరుగుపరుస్తున్నారు.

రాజులందరూ ఒక రోజు మళ్ళీ కలుసుకున్నారు. ఒక పగలు, ఒక రాత్రి పూర్తిగా అందరూ కలిసి సరదాగా గడిపారు. ఒకరి నుండి ఒకరు నేర్చుకున్నారు. మరియు ఒకరి గురించి ఒకరు ఇంకా ఎక్కువ తెలుసుకున్నారు. వారికి వారు ఒక పేరు పెట్టుకున్నారు. మన యువరాజు జి.సి.ఐ. పేరు మీదుగా, వాళ్ళు జీసీస్, అని పిలుచుకున్నారు.







సమావేశాలు చాలా అద్భుతంగా వుండటం వల్ల, వాళ్ళు సంవత్సరానికి రెండు సార్లు సమావేశాలు నిర్వహించటం మొదలుపెట్టారు.

వాళ్ళు ప్రపంచ సమావేశాలు, ప్రాంతీయ సమావేశాలు, జాతీయ సమావేశాలు మరియు స్థానిక సమావేశాలలో ఒకరికొకరు విషయాలను పంచుకోవటానికి.వేదికను సృష్టించుకున్నారు.

చివరకు, పెద్ద మరియు చెడ్డ అహంకారులను వీరు గెలిచారు!

జీసీస్ ఆనందభరితులయ్యారు. అందరిని సమానంగా, ఏ వివక్ష లేకుండా ప్రేమిస్తున్నారు. వారి రాజ్యాలని వారు మరింత రంగులమయంగా మరియు ఆనందాల హరివిల్లుగా, అందరూ ఆనందంగా ఉండేటట్లు తీర్చిదిద్దారు."







దీని నుండి నైతికత యొక్క నిబద్ధత వచ్చింది.

రాజులందరూ కలసి వారి ఆలోచనలను రాసి, ఒక సిద్ధాంతాన్ని రూపొందించారు.

మా విశ్వాసం:

భగవంతుని పట్ల విశ్వాసం, మానవ జీవితానికి ప్రయోజనం, పరిపూర్ణత ప్రసాదిస్తుందని,

మానవుల సోదరభావం దేశాలసార్వభౌమత్వాన్ని అధిగమిస్తుందని,

స్వేచ్ఛా వ్యవస్థలోనే స్వతంత్ర మానవులు ఆర్థిక న్యాయాన్ని ఉత్తమంగా సాధించగలరని,

ప్రభుత్వ పాలన మనుష్యులతో కాక, చట్టాలతో జరగాలని,

భూగోళంపై అతి గొప్ప సంపద మానవ వ్యక్తిత్వంలో వుందని,

మానవ సేవే అత్యుత్తమ సేవ!





జె.సి.ఐ. యొక్క శక్తిని మనం ప్రపందానికి చూపించాలి. ఈ ప్రపంచంలో ఇంత వైవిధ్య మనుషుల కలయిక ఎక్కడా చూడరు. ప్రతి ఒక్కరూ తమ అధికారిక భాషనే కాకుండా, మాతృభాషా, పితృభాషా, ప్రాంతీయ భాషా, గిరిజనుల భాషాను మాట్లాడుతారు.

మనం కలసి వారందరినీ ప్రదర్శించుదాం!
మా ఈ చిన్న కథను ఎన్ని ఎక్కువ భాషల్లో చెప్పటానికి మాకు సాయం చేయండి. దయచేసి ఈ కథను మీ ప్రాంతీయ భాష, యాస లోకి అనువదించండి.

**book@littlekingjci.com**



www.littlekingjci.com

JCI TM

ISBN: 978-3-7479-0105-2